రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల ధరలు ఆకాశానంటుతున్నాయి. టమాటాలు మినహా ఇతర కూరగయాలు అన్నీ సెంచరీ దిశగా దూసుకెళ్తున్నాయి. దీంతో ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని వినియోగదారులు ఆశగా చూస్తున్నారు. కొద్ది రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కూరగాయల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేలల్లో నీరు చేరి వేరుకు గాలి అందక ఎక్కడికక్కడ తోటలు కుళ్లిపోతున్నాయి. చీడపీడల బెడద అధికమైంది. తెగుళ్లు సోకి పంటలు దెబ్బతిన్నాయి. ఫలితంగా కూరగాయల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. దెబ్బతిన్న కూరగాయల తోటలు తీసివేసి కొత్త పంటలు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తే తప్ప కూరగాయల ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉండదు.

– ప్రభాతవార్త, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి



చిక్కుడు కిలో 70 - దొండ, కాకర, బీర 80

బీట్రూట్ 70 - సొరకాయ 35

వంకాయ 80 రూపాయలు

2

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

వార్త



కూరగాయాలు

# ధరల లొల్లి

## ప్రైవేటు మార్కెట్లలో దోచేస్తున్న దళారీలు





- రైతులు వెన్నువిరిచిన వానలు
- మూడు నెలలుగా ప్రతికూల వాతావరణం
- చీడపీడలు, తెగుళ్ల బెడదతో
- కూరగాయతోటలన్నీ ధ్వంసం
- వరుస వర్షాలతో కుళ్లిపోతున్న పంటలు

-టమోటా మినహా అన్ని ధరలకూ సెంచరీ దిశగా రెక్కలు

-ఆకు కూరల ధరలూ భారమే

-కొనలేక విలవిల్లాడుతున్న సామాన్యుడు

నామినేషన్ల ప్రక్రియకు

# సిద్ధంగా ఉన్నాం

**నేడు 11, జడ్పీటిసిలు, 115 ఎంపిటిసిలకు నోటిఫికేషన్**

**ఆర్వో, ఏఆర్‌ఓలకు ఎన్నికల శిక్షణ - -జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినితో వీడియోకాన్ఫరెన్స్**

**వికారాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించి మొదటి విడతగా ఈనెల 9న 11, జడ్పిటిసిలు, 115 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా



వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న కలెక్టర్ ఇతర అధికారులు

మిగతా 2లో

# ఇది నా ఆసుపత్రి.. నా ఇష్టం

-పోస్టుమార్టం చేయను

-ఉస్మానియాకి తీసుకు వెళ్లండి

-చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు ప్రశాంత్ చిందులు

-డిసిహెచ్ అనురాగిని రెడ్డి ఆదేశాలూ బేఖాతరు

-రెండు రోజులుగా మార్చురీలోనే మృతదేహం

-పోర్టుమార్టం కోసం 24 గంటలపాటు ఎదురు చూపులు

**చేవెళ్ల, అకోబరు 8, ప్రభాతవార్త :** 'ఇది నా ఆసుపత్రి.. నా ఇష్టం పోస్టుమార్టం చేయను.. ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేస్తా తీసుకువెళ్లండి.. ఇక్కడ నేను చెప్పిందే వేదం. నేను చెప్పిందే వినాలి. సిబ్బంది అంతా నేను చెప్తెనే చేస్తారు.. వాళ్లంతా నా చెప్పు చేతల్లో ఉంటారు.. మీరు ఎవరు నన్ను పోస్టుమార్టం చేయాలని కోరేందుకు .. ఎవరికి ఫిర్యాదు చేసిన ఏం కాదు.. ఇక్కడ కాంకుంటే ఇంకో అసుపత్రిలో డ్యూటీ చేసుకుంటా'.. అంటూ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు ప్రశాంత్ మృతురాలి బంధువులపై రెచ్చి పాయారు. ఈ సంఘటన బుధ వారం చేవెళ్ల ఆసుపత్రిలో చోటు చేసుకుంది. పేదల వైద్య సేవల కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. లక్షల రూపాయలు జీతం తీసుకుంటూ కూడా మానవత్వాన్ని మరిచి దురుసుగా ప్రవర్తించిన వైద్యుని తీరుకు అక్కడున్న రోగులంతా విస్మయం వ్యక్తంచేశారు.

మృతురాలి బంధువులు తెలిపిన ప్రకారం..చేవెళ్ల మండలం వెంకన్న గూడ గ్రామానికి చెందిన వానరాసి జంగయ్య తన రెండవ భార్య వానరాసి రజిత(30)ను మంగళ వారం రాత్రి వెంకన్నగూడ గ్రామ శివారులో చున్నితో ఉరి వెసి తలపై సిమెంట్ కడ్డీతో దాడిచేశాడు. అక్కడిక్కడే రజిత మృతి చేందింది. అనంతరం జంగయ్య పోలీసులకు లోంగిపోయాడు. రజిత తనతో ఉండటానికి నిరాకరిస్తుండటంతో హత్య చేశారని తెలిపాడు. రజిత మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మంగళవారం రాత్రి చేవెళ్ల ప్రభుత్త ఆసుపత్రికి తరలించారు. పంచానామాను వైద్యుడు ప్రశాంత్‌కు సమర్పించారు. మృతురాలి బంధువులు దాదాపు వంద మంది ఆసుపత్రి వద్ద ఉదయం 9 గంటల నుండి వైద్యుడు ప్రశాంత్ రాకకోసం నిరీక్షించారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు ఆయన రాగా.. వెంటనే పోస్టుమార్టం చేయాలని వెడుకున్నారు. తాను పోస్ట్‌మార్టం చేయనంటూ వైద్యుడు దురుసుగా సమాదానం ఇవ్వడంతో కాళ్లు మొక్కుతాం సార్.. దహన సంస్కారాలకు మా దగ్గర డబ్బులు లేవు..నగరంలోని ఉస్మానినియాకు వెళ్లి పోస్టు మార్టం చేసుకునేందుకు తమకు స్తోమత లేదని మృతురాలి బంధువులు వేడుకున్నారు. అయినా కనికరించలేదు. విషయం తెలుసుకున్న స్థానిక నేతలు వైద్యుడు ప్రశాంత్‌పై డిసిహెచ్ అనురాగినిరెడ్డికి ఫిర్యాదు చేశారు. డిసిహెచ్ జోక్యం

మిగతా 2లో



నిర్లక్ష్యానికి కేరాఫ్‌గా ఉన్న చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి

## కూ..చుక్‌చుక్



# హామీలు గప్‌చుప్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రైల్వేలైన్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. దశాబ్దాలుగా ప్రతిపాదనలు, సర్వేలకే పరి మితమైన ప్రాజెక్టులను పూర్తి కావడం లేదు. వికారాబాద్ రైల్వే జంక్షన్ నుంచి కృష్ణా, రాయచూరు వరకు మార్గం నిర్మించాలని ఇరవై ఏండ్ల క్రితమే ప్రతిపాదించారు. అయినప్పటికీ ప్రాజెక్టు ముందుకు సాగడం లేదు. మహబూబ్‌నగర్ నుంచి దేవరకద్ర మీదుగా నారాయణపేట జిల్లా మరికల్, పులి మామిడి వరకు కొత్త మార్గాన్ని నిర్మించారు. అది కూడా రాయచూరు వరకు పొడగించాల్సి ఉన్నా అంతవరకే వదిలిపెట్టారు. ప్రస్తుతం ఆ మార్గంలో వారానికి ఒకటి, రెండుసార్లు రైళ్లు పులిమామిడి వరకు నడుస్తున్నాయి. మరికల్ నుంచి నారాయణపేట, కోస్గి, కొడంగల్, పరిగి, బొంరాస్‌పేట మీదుగా వికారాబాద్ వరకు లైన్ పెండింగ్‌లో ఉంది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంతూరు కల్వకుర్తి నియోజకవర్గం కొండారెడ్డిపల్లి మీదుగా గుంటూరు జిల్లా మాచర్ల వరకు కొత్త రైల్వేలైన్ నిర్మాణ ప్రతిపాదనలు ఊపందుకున్నాయి. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,520 కోట్ల అంచనాలు ఉన్నాయి. అంతకంటే ముందుగానే వికారాబాద్ నుంచి కృష్ణా లైన్ పూర్తి చేయాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు. కొంతకాలం క్రితం రైల్వేశాఖ సహాయమంత్రి మునియప్పను పరిగికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి ప్రాజెక్టు సర్వేకు నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు సమ్మతించిన కేంద్ర సహాయ మంత్రి మునియప్ప సర్వేకు నిధులు మంజూరు చేయించారు. తర్వాత రైల్వే సహాయమంత్రిగా కోట్ల సూర్యప్రకాశరెడ్డిని కూడా టీఆర్ఆర్, మాజీ మంత్రి కమతం రాంరెడ్డి ప్రాజెక్టు గురించి విజ్ఞప్తి చేశారు. 120 కిలోమీటర్ల పొడవైన లైన్ నిర్మాణానికి రూ.1800 కోట్ల వ్యయం అవుతుందని అంచనాలు రూపొందించారు. ప్రతియేటా బడ్జెట్‌లో వికారాబాద్-కృష్ణా లైన్

మిగతా 2లో

- ఏటా బడ్జెట్‌లో వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ కోసం ఆశలు
- 20 ఏళ్ల క్రితమే ప్రతిపాదన
- కొడంగల్‌ను కూడా కలుపుతూ ఇటీవల పాత అలైన్‌మెంట్ మార్పు
- రూ.2,800 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం
- భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే : రైల్వేశాఖ
- ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని భరించాలని కేంద్రాన్ని కోరిన సిఎం రేవంత్
- తక్కువ ఆర్‌ఓఆర్ కారణంగా చేతులెత్తేసిన కేంద్రం




ఉపయోగం లోకి వచ్చిన మరికల్ స్టేషన్




కొత్త అలైన్‌మెంట్ రూట్ మ్యాప్

## శాఖల పనితీరు ప్రజలకు తెలియాలి

**ఆర్‌టిఐ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి**

**కలెక్టర్ మనుచౌదరి ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు తెలుసుకుని చట్టం ద్వారా ప్రయోజనం పొందాలన్నదే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యాలయంలో ఎపిఐఒ, పిఐఒ, అప్పీలేట్ అథారిటీగా నియమిస్తూ, ఆర్‌టిఐ దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని

మిగతా 2లో



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

ఎటిసి విద్యార్థులకు కలెక్టర్ భరోసా

తక్షణం కుర్చీలు సమకూరుస్తానని హామీ

ఉన్నతస్థాయి శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఆదేశం

సమస్యలు ఉంటే నేరుగా..

# నాకు చెప్పండి

**మర్పల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త :** అధునాతన సాంకేతిక రంగాలలో విద్యార్థులు పట్టు సాదించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. మర్పల్లి మండల కేంద్రంలోని సాంకేతిక కేంద్రాన్ని బుధ వారం ఆయన సందర్శించారు. ఈసందర్భగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన మౌలిక సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. పర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలకు సమకురుస్తానని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో ఏటీసీ విభాగం ఇంచార్జ్ మహేష్, సూపరింటెండెంట్ భరత్‌కుమార్, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫిసర్ జయప్రకాష్, అసిస్టెంట్ ట్రైనిగ్ ఆఫిసర్ సుధీర్‌పటేల్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## నాలాలపై ఆక్రమణలు తొలగిస్తాం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**శామీర్‌పేట, అక్టోబరు 8, ప్రభాతవార్త :** దేవరయాంజాల్-కండ్లకోయ గ్రామాల మధ్య ఉన్న (వివాదస్పదంగ మారిన) రోడ్డును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించి పరిశీలించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్-కండ్లకోయ గ్రామాల మధ్య గల ఓ వైపున ప్రభుత్వ భూమి, మరో వైపున ప్రైవేట్ భూమి ఉండటంతో రోడ్డు సమస్యగా మారటం ఈ విషయం హైడ్రా కమిషనర్ దృష్టికి ఈ సమస్య వెళ్లటంతో ఆయన సందర్శించి సంబంధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే ఈ రోడ్డు విషయంపై రతన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డిల మధ్య వివాదస్పదంగ మారటం, హైడ్రా కమిషనర్ దృష్టికి వెళ్లటంతో ఆయన సందర్శించి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణితో

మిగతా 2లో



స్థానికులు, సిబ్బందితో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్



## బాలింతలకు కుళ్లిన కోడిగుడ్లు !

**గోపాల్‌పూర్ అంగన్‌వాడీ సిబ్బంది నిర్వాకం**

**పెద్దెముల్, అక్టోబరు 8, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహకులు ప్రజారోగ్యంతో చెలగాటం అడుతున్నారు. సుమారు మూడు నెలల క్రితం కాలం చెల్లిన గుడ్లను గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఇలాంటి గుడ్లను ఇస్తు ప్రజారోగ్యంతో అటలాడుతున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. వివరాలకు వెళ్ళితే పెద్దెముల్ మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కూళ్ళిపోయిన గుడ్లు దర్శనమివ్వడంతో ఇక్కడి సిబ్బంది నిర్లక్ష్యం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన ఓ బాలింతకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న గుడ్లను గర్భిణీలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. వాటిని ఆహారంగా తీసుకోబోతుండగా అవి కూళ్ళిపోయి కనిపించాయి. అంగన్‌వాడీ టీచార్‌ని ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన్నట్లు బాలింతలు తెలిపారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పట్టుదలతో అడుగులు వేస్తే లక్ష్యం దూరం కాదోయ్



నాకొచ్చే ఆకుల కోసం ఏదైనా చేస్తా.. కారుమీదైనా ఎక్కుతా..చెట్టు కొనైనా ఎక్కుతా అన్నట్టు ఉన్న ఈ దృశ్యం రంగారెడ్డి జిల్లా కందుకూరులో బుధవారం వార్త విలేకరి కెమేరాకు చిక్కింది.

# కూరగాయల రేటు హీట్

## ప్రైవేటు మార్కెట్లలో దోచేస్తున్న దళారీలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల ధరలు ఆకాశానంటున్నాయి. టమాటాలు మినహా ఇతర కూరగాయాలు అన్నీ సెంచరీ దిశగా దూసుకెళ్తున్నాయి. దీంతో ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని వినియోగదారులు ఆశగా చూస్తున్నారు. కొద్ది రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కూరగాయల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేలల్లో నీరు చేరి వేరుకు గాలి అందక ఎక్కడికక్కడ తోటలు కుళ్లిపోతున్నాయి. చీడపీడల బెడద అధికమైంది. తెగుళ్ల సోకి పంటలు

**రైతుల వెన్నువిరిచిన వానలు**
**మూడు నెలలుగా ప్రతికూల వాతావరణం**
**చీడపీడలు, తెగుళ్ల బెడదతో**
**కూరగాయతోటలన్నీ ఎండుముఖం**
**తాజాగా వరుస వర్షాలతో కుళ్లిపోతున్న పంటలు**
**పూర్తిగా పడిపోయిన దిగుబడులు**
**టమోటా మినహా అన్ని ధరలకూ సెంచరీ దిశగా రెక్కలు**
**ఆకు కూరల ధరలూ భారమే**
**కొనలేక విలవిల్లాడుతున్న సామాన్యుడు**

దెబ్బతిన్నాయి. ఫలితంగా కూరగాయల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. దెబ్బతిన్న కూరగాయల తోటలు తీసివేసి కొత్త పం టలు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తే తప్ప కూరగాయల ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉండదు. సాధారణంగా కూరగాయల



సాగు ఏప్రిల్, మే మాసాల్లో మొదలు పెట్టి మూడు నుంచి నాలుగు నెలలలో రైతులు దిగుబడి తీస్తారు.

**రైతులకు కోలుకోలేని దెబ్బ**

ఈ సారి ఏప్రిల్, మే మాసాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. జూన్ మాసంలో వర్షాలు లేకపోయినా.. బోరు బావుల ద్వారా కూరగాయల పంటల్ని కాపాడుతూ వచ్చారు. జూలై మొదటి వారం నుంచి వానలు మొదలయ్యాయి. తాజాగా కురుస్తున్న వానలు కూరగాయల తోటలకు సానుకూలంగా ఉంటాయని రైతులు ఆశించారు. కాని.. తెరపి లేకుండా అన్ని మండలాల్లో ముసురు వానలు కురువడం వల్ల కూరగాయల రైతులను కోలుకోలేని దెబ్బ తీసింది. వానల కారణంగా కూరగాయ తోటలు దెబ్బతిన్న ప్రభావం రైతుబజార్లపైన ప్రైవేటు మార్కెట్లపైన స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పుడు నిండుగా కనిపించే రైతుబజార్‌లు ప్రస్తుతం కూరగాయలు లేక వెలవెలబోతున్నాయి. స్థానికంగా పండించే వంకాయ, బెండకాయలాంటి కూరగాయలు, ఆకుకూరలు రైతుల వద్ద దొరకడం లేదు. ఉన్న కొద్దిపాటి దెబ్బతిన్న పంటను రైతుబజార్లకు తీసుకువచ్చి అమ్ముతున్నారు. స్థానికంగా ఉత్పత్తి పడిపోవడంతో టమోటా మినహా దాదాపు అన్ని కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇది వినియోగదారులకు భారంగా మారుతోంది.

గత మూడు నెలలుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా తీగజాతి కూరగాయ పంటలైన బీర, కాకర, దొండ, సొర తదితర తోటలకు వేల్పులు తెగులు.. బూజు తెగులు, బూడిద తెగులు వ్యాపించాయి. దీంతో పంటలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఆకులు రాలిపోవడంతోపాటు పూతరాలి పోతోంది. మూడు నుంచి ఆరు మాసాలు ఉండవలసిన కూరగాయ తోటలో విత్తిన రెండు మూడు మాసాలు కూడా ఉండకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాలకూర, కొతిమీర, పుదీన, తోటకూర, గోంగూర, తదితర ఆకుకూరలు సర్వనాశనం అవ్వడంతో ఎప్పుడూ అందుబాటులో ఉండే వాటి ధరలు కూడా సామాన్యుడి భారమవుతున్నాయి.

**సామాన్యుడిపై పెను భారం**

దిగుబడుల తగ్గటాన్ని సాకుగా చూపిస్తూ రిటైల్ మార్కెట్లలో మధ్య దళారీలు భారీగా దోచేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన కూరగాయల మార్కెట్లలో హోల్సేల్ రేట్లకూ రిటైల్ రేట్లకు భారీగా వ్యత్యాసం కనిపిస్తోంది. మిర్యాల మండి, మాదన్నపేట్, గుడిమల్కాపూర్, సికింద్రాబాద్ మోండమార్కెట్, శంషాబాద్ మార్కెట్, ఎల్బీనగర్లోని ఎంటీఆర్ కూరగాయల మార్కెట్‌లలో ధరలు పరిశీలిస్తే.. చిక్కుడు కిలో 70 నుంచి 100 రూపాయలు, దొండ, కాకర, బీర 50 నుంచి 80 రూపాయలు, బీట్రూట్ రూ.60 నుంచి 70, సొర కాయ 25 నుంచి 35 రూపాయలు, వంకాయ కిలో 70 నుంచి 80 రూపాయలు, ఆలుగడ్డ 25 నుంచి 30 రూపాయలు, టమాట రూ.25 నుంచి రూ.30 చొప్పున అమ్ముతున్నారు. ఆకుకూరలు కొత్తిమీర పుదీనా కరివేపాకు సోయా మెంతము గోంగూర తోటకూర ధరలు కూడా భారీగా పెరిగాయి వర్షాల కారణంగా ఆకుకూరలలో ముఖ్యంగా కోతిమీరు ధర భారీగా పెరగటంతో మధ్యతరగతి వినియోగదారులకు కొనాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి.

## కూ..చుక్‌చుక్-హామీలు గప్‌చుప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతియేటా బడ్జెట్‌లో వికారాబాద్-కృష్ణా లైన్ పూర్తి చేస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల పాత అలైన్‌మెంట్ మార్చేశారు. సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌ను కూడా చేర్చించి కొత్త అంచనాలు చేశారు. లగచర్ల పారిశ్రామిక కారిడార్ మీదుగా ఈ లైన్ 130.28 కిలోమీటర్ల మేరకు నిర్మించాలని ప్రతిపాదించారు. అదనంగా తుంకిమెట్ల వద్ద రైల్వేస్టేషన్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,800 కోట్లకు పెంచారు. ఈ ప్రాజెక్టు వల్ల వచ్చే ఆదాయం (రేట్ ఆఫ్ రిటర్న్) 11 శాతం కంటే తక్కువగా ఉన్నదని, భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని రైల్వేశాఖ కోరింది. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్రమే భరించాలని సీఎం రేవంత్ రైల్వేశాఖ మంత్రిని కోరినా తక్కువ ఆర్ఓఆర్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం పైనే బాధ్యతలు పెట్టారు. ప్రాజెక్టు రూట్ మ్యాప్ పరిశీలించిన సీఎం పనులను జాప్యం చేయవద్దని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో చాలా వరకు ఉన్న గిరిజన తండాల, మారుమూల గ్రామాల ప్రజలకు రైల్వేసేవలు అందుబాటులోకి వస్తాయి. హుబ్బళి, గోవా, తిరుపతి మార్గాలకూ సౌకర్యవంతంగా మారుతుంది.

## పంట నమోదు తప్పనిసరి: ఏడీఏ శంకర్ రాథోడ్

**దుద్యాల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా అందాలన్నా ప్రస్తుతం పొలంలో పండించిన దాన్యం అమ్ముకోవాలని పంట నమోదు తప్పనిసరి అని కొడంగల్ ఎడిషన్ రాథోడ్ పేర్కొన్నారు. మండలంలోని దుద్యాల పోలేపల్లి ఈర్లపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పంట నమోదు ప్రక్రియ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తమ తమ పొలాల్లో ప్రస్తుతం పండిస్తున్న పంటల వివరాల ని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర తప్పకుండా నమోదు చేయించాలని అన్నారు ఖాతాలో జమ కావాలంటే రైతుకు సంబంధించిన పొలంలో ఏ ఏ పంటలు పండిస్తున్నాడని వివరాలు తప్పనిసరి అన్నారు దానితో ముఖ్యంగా రైతులు పొలాల్లో పండించిన పంటలైన వరి పత్తి మొక్కజొన్న కందులు చిరుధాన్యాలు తదితర పంటలు ప్రభుత్వ కొ నుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలంటే సర్వే నంబర్ కలిగిన భూమిలో నమోదు చేసిన పంటకు సంబంధించిన ధాన్యం మాత్రమే ఉండాలని నిబంధన గత కొంతకాలం నుండి కొనసాగుతుంది కాబట్టి రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి లేదంటే ధాన్యం అమ్మే సందర్భంలో ఇబ్బందులు తలెత్తుతాయని, మద్దతు ధర లభించక ధళారుల ని ఆశ్రయించే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మానికేశ్వరి, రైతులు రవినాయక్, రాహుల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఏడీఏ శంకర్‌రాథోడ్

## ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణ ను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు



ఏటీసీ ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థుల ని తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపో ను కుర్చీల ని సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహనా కలిగి ఉండాలి




**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహనా కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ,మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్స వాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత ని తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉండాలని, ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమవుతుందన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాల ని చేపట్టాలన్నారు.డీఆర్ఓ మంగీలాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార సమాచార హక్కు చట్టం పై అవగాహనా కలిపించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వాసు చంద్ర, డిప్యుటీ కలెక్టర్ లు (ట్రైనీ ) చంద్ర కిరణ్, పూజ, వివిధ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్లకు సిద్ధంగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల ని నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టుల ని ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం ఎంపిడిఓ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నామినేషన్‌ల ప్రక్రియ పై పలు సూచనలు చేశారు. నామినేషన్‌ల స్వీకరణలో ఏ ఒక్క అప్లికేషన్ కూడ రిజెక్టు కాకుండా చూసుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని, ఎలాంటి సమస్యలు ఏర్పడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా నామినేషన్‌ల స్వీకరణ పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జెడ్పి సీఈవో సుధీర్, డిపిఓ జయసుధ, ఆర్‌డిఓ వాసుచంద్ర పాల్గొన్నారు.

## ఇది నా ఆస్పత్రి.. నా ఇష్టం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుని ఆదేశించినా లెక్క చేయకుండా మొండితనంతో వ్యవహరించడంపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి, సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా ప్రశాంత్ పోస్టు మార్టం చేయడంలేదంలేదన్న మాట వాస్తవమేనని తెలిపారు. మృతురాలి బంధువులతో కూడ సదరు వైద్యుడు ప్రశాంత్ దురుసుగా ప్రవర్తించాడని తెలిపారు. డిసిహెచ్ అనురాగిని రెడ్డి ఆదేశాలను పాటించడంలేదని, గురువారం డ్యూటికి వచ్చే డాక్టర్ శ్రీనివాస్‌తో పోస్టు మార్టం చేయిస్తామని తెలిపారు. పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేసిన మాట వాస్తవమేనని వివరించారు. గతంలో కూడ డాక్టర్ ప్రశాంత్‌పై అనేక ఫిర్యాదులున్నాయని, అతని ప్రవర్తనలో మార్పు రావడంలేదని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని రాజేంద్రప్రసాద్ తెలిపారు. వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా రెండు రోజులపాటు మార్చురీలో మృత దేహంతో పాటు బంధువులు కూడ వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లా ఆధికారిణి డిసిహెచ్ అనురాగిని రెడ్డి స్పందించి సంబందిత వైద్యుడు ప్రశాంత్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## శాఖల పనితీరు ప్రజలకు తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులతో సానుకూల దృక్పథంతో వ్యవరించాలని సూచించారు. ప్రతి డిపార్ట్‌మెంట్ చేసే పనులు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, అందుకు క్రియాశీలకమైన సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌లు విజయేందర్‌రెడ్డి, రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, ఎఓ రాంమోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎపిఐఓలు, పిఐఓలు తదితరులు పాల్గొన్నారు.

## నాలాలపై ఆక్రమణలు తొలగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాటు హైడ్రాకు పలు సార్లు తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులకు సంబంధించి పలు ఫిర్యాదులు అందటంతో హైడ్రా కమిషనర్ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల భారీ వర్షాలతో దేవరయాంజాల్, మందాయిపల్లి, తూంకుంట గ్రామాల పరిధిలో నీటమునిగిన లోతట్టు ప్రాంతాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఆక్రమణలకు గురైన నాలాలను పరిశీలించారు. నాలాల వలన వర్షాలతో ఇబ్బందులు ఏర్పడిన దేవరయాంజాల్‌లోని మహాలక్ష్మి కాలనీ, గ్రామ మెయిన్ రోడ్డు, మందాయిపల్లి, తూంకుంట చెరువు, కుంటలను, నాళాలలను, ఆక్రమణలకు గురైన నాలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. నాలాల పునరుద్ధరణ చేపట్టాలని, ఇరిగేషన్ విభాగం నుంచి పూర్తి సర్వే రిపోర్టు వచ్చిన గొలుసు కట్టు చెరువుల యొక్క నాళాలు, వాటి విస్తీర్ణంపై పూర్తి వివరాలు వచ్చిన తరువాత ఇటి నాలాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. దేవరయాంజాల్, మందాయిపల్లి, తూంకుంట చెరువు, కుంటలను సందర్శించి పరిశీలించి వీటికి సంబంధించి చెరువుల, కుంటల,నాళాలు వాటిపై పూర్తి రిపోర్టు ఇవ్వాలని సంబంధిత అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. హైడ్రా కమిషనర్ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఇరిగేషన్ ఎఇఇ ప్రశాంత్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది,హైడ్రా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోరా..?

**రాబోయే రోజుల్లో బీజేపీకి తగిన గుణపాఠం తప్పదు**

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు**

**కొడంగల్ రూరల్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు అధికమయ్యాయని, దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడులకు పాల్పడటం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ప్రధాని మోదీ పట్టించుకోవడం లేదని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు ఆరోపించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు బుధవారం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు, అంబేడ్కర్ వాదులతో ఐలవ్ అంబేడ్కర్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న ప్రధాని మోదీ వెంటనే గద్దె దిగిపోవాలన్నారు. ఓట్ల చోరీతో గద్దెనెక్కిన బీజేపీకి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మురారివశిష్ట, శంకర్‌నాయక్, సయ్యద్ అంజద్, అశోక్, కస్తూర్‌పల్లి అశోక్, అశోక్‌గౌడ్, చిన్నయ్య, రమేశ్, అశోక్, ఖుషీ, ఎస్.ఎం.గౌసన్, మొగులప్ప, పాండునాయక్ పాల్గొన్నారు.




ఐలవ్ అంబేడ్కర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణంరాజు

## రోడ్డు ప్రమాదంలో హెచ్‌పిసిఎల్ డ్రైవర్ మృతి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** బైక్‌ను వ్యాన్ ఢీకొట్టగా ఓవ్యక్తికి తీవ్రగాయాలై మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలో ఉంటున్న చంద్రకంటి శంకర్ అంకుషాపూర్‌లోని హెచ్‌పిసిఎల్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం 1:10 గంటలకు తన బైక్‌పై బొక్కోనిగూడకు వస్తుండగా హెచ్‌పిసిఎల్ గేటు ముందుకు రాగానే బైక్‌ను అతివేగంగా వచ్చిన టాటా ఇంట్రా వాహనం ఢీకొట్టింది. దీంతో శంకర్ కింద పడిపోగా తలకు, కాళ్లకు తీ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శంకర్‌ను పరిక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. పోలీసులు శంకర్ మృతదేహాన్ని పోసు ్టమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. టాటా ఇం ట్రా వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి శంకర్ మృతికి కారణమైన డ్రైవర్ చంద్రకాంత్‌ను అదుపులోకి తీసుకొని మృతుని భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

**..డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 8:** ప్రభాతవార్త జిల్లా వ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో పల్స్ పోలియో జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశం జరిగింది. పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగ నిర్వహించటానికి అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదేళ్లలోపు పిల్లలు 5లక్షల24వేల973మంది ఉన్నట్లు వీరికి పల్స్‌పోలియో మోతాదు చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి జిల్లాలో 1,125 పల్స్‌పోలియో కేంద్రాలు (బూతులు) ఏర్పాటు చేసినట్లు, 31మొబైల్ టీమ్‌లు, 31ట్రాన్సిస్ట్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 12వ తేదీన అన్ని బూతులలో (పల్స్‌పోలియో కేంద్రాల్లో) పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. ఈ నెల 13నుంచి 15వ తేదీ వరకు ఇంటింటా పర్యటించి పోలియో చుక్కల పంపిణీ చేయనున్నట్లు



పల్స్‌పోలియో టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి,పాల్గొన్న అధికారులు

తెలిపారు. జిల్లాలోని ఐదేళ్లలోపు (0-5ఏళ్ల మధ్య) వారికి పోలియో మోతాదు చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పాల్గొని సహకరించాలని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి కోరారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కౌశిక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ మహేశ్వరి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సత్యవతి, డిఆర్‌డిఓ, జిల్లా శిశుసంక్షేమ అధికారి, జిల్లా విద్యా అధికారి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, మెప్మా అధికారి, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**ఫీర్జాదిగూడ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను సందర్శించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్**

**..పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఫీర్జాదిగూడ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య (ఐఎఎస్), మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఐఎఎస్‌లు సందర్శించారు. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని ఫీర్జాదిగూడలో ప్రాసెసింగ్ ప్లాంట్‌లో తడి చెత్త, పొడిచెత్త ప్రాసెసింగ్‌ను పరిశీలించారు.

తడి చెత్తలో ఆహారపదార్థాలు, తోట వ్యర్థాలు ఉంటాయని, దీనిని కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చవచ్చని లేదా బయోగ్యాస్ ఉత్పత్తికి వాడవచ్చని అన్నారు. పొడిచెత్తలో ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహాలు వంటి పునర్వినియోగం చేయగల పదార్థాలను ఏవిధంగ రీసైక్లింగ్ చేస్తున్నారో పరిశీలించారు. ఈ ప్రక్రియ ద్వారా కాలుష్యం నివారించబడుతుందని, వనరుల సమర్థవంతమైన వినియోగం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు త్వరపడండి..

**-ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.విజయభాస్కర్**

**వికారాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు ఔత్సాహికులు త్వరపడి ధరఖాస్తులు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.విజయభాస్కర్ సూచించారు. బుధవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 59మ మద్యం దుకాణాలకు గాను సెప్టెంబర్ 26 నుంచి నేటి వరకు 6 ధరఖాస్తులు మాత్రమే వచ్చాయని తెలిపారు. దసరా సెలవులు, ఇతర సెలవుల కారణంగా ధరఖాస్తులు ఎక్కువగా రాలేవని, ముందు మంచి రోజులు ఉన్నందున ధరఖాస్తులు చేసుకునేందుకు ఔత్సాహికులు జాప్యం చేస్తుండవచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లాలో 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాల ని రిజర్వేషన్ క్రింద కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపులో ఎస్సి క్యాటగిరి 9, ఎస్‌టి క్యాటగిరి 2, గౌడ కులాలకు 6 మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని, మిగతా 42 మద్యం దుకాణాలకు ఓపెన్ క్యాటగిరి క్రిందకు వస్తాయని తెలిపారు. ఆసక్తి గల వారు రూ.3లక్షలు (నాన్ రిఫెండబుల్ అమౌంట్ ) డీడీ రూపంలో చలాన్ ద్వార దరకాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 18 వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 23న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిన మద్యం దుకాణాలను ఎంపిక చేసి కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో మద్యం టెండర్లలో పాల్గొన్న వారికి సైతం మెసేజ్‌ల ద్వారా సమాచారాన్ని పంపడం జరిగిందని, ఈ సారి కూడా గతంలో కంటే ఎక్కువగా టెండర్లలో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు ఆయన వివరించారు. మంచి రోజుల కోసం వేచి ఉండకుండా త్వరగా ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్

**..మేడ్చల్ యూనిట్‌లో 225 దరఖాస్తుల స్వీకరణ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్‌లో 225ధరఖాస్తులు, మల్కాజ్‌గిరి ఎక్సైజ్ యూనిట్‌లో 232ధరఖాస్తులు బుధవారం వరకు అందినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఒక్కో ధరఖాస్తుకు 3లక్షల రూపాయల డిడి,చలాన్‌తో ధరఖాస్తులు అందజేస్తున్నారు. జిల్లా పరిధిలోని ఫీర్జాదిగూడలో ధరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. ఈ నెల 18వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరించనున్నారు. 23న వైన్స్‌లకు డ్రా నిర్వహించనున్నారు. ఆ వైన్స్‌లకు కేటాయించిన కేటగిరిల (రిజర్వేషన్ల) వారీగ ధరఖాస్తులు ఆసక్తి ఉన్న వారు చేసుకుంటున్నారు. ఇక మరో పది రోజుల గడువు ఉన్న సంగతి తెలిసిందే.

## ,సామాజిక అసమానత నిర్మూలనే కేవీపీఎస్ లక్ష్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** సమాజంలో కుల, ఆర్థిక అసమానతల అంతం చేయడమే లక్ష్యంగా కేవీపీఎస్ పనిచేయాలని కేవీపిఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్.సబిత, జిల్లా మాజీ నాయకులు చింతల యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయ ఆవరణలో బుధవారం కుల వివక్ష పోరాట సమితి 28వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్.భవాని, రజిత, అనూష, మాలిని, కవిత, సత్తమ్మ, సరిత, మాధవి, లక్ష్మీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ముఖాముఖి



రాధికగుప్తా

**,,మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 8,ప్రభాతవార్త:** మేడ్చల్- మల్కా జ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులతో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆ పాఠశాల పదవతరగతి విద్యార్థులతో అదనపు కలెక్టర్ రాధికగుప్తా ముచ్చటించి పదవ తరగతిలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఈఓ, సిహెచ్‌ఎంలకు నిర్వహిస్తున్న సపోర్టివ్ సూపర్‌వైజర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, పాల్గొన్నారు.

## రేపు ఘట్‌కేసర్ జోనల్‌స్థాయి ఖోఖో పోటీలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఈనెల 10న ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి ఖోఖో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఘట్‌కేసర్ జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఘట్‌కేసర్ జోనల్ స్థాయి ఖోఖో టోర్న మెంట్/ ఎంపికలు అవుషాపూర్‌లోని సెయింట్‌పాల్స్ పాఠశాల మైదా నంలో నిర్వ హిస్తామని తెలిపారు.
అండర్ 14, 17 సంవత్సరాల బాల బాలికలు ఈపోటీల్లో పాల్గొంటారని అండర్-14 విభాగంలో పాల్గొనే వారు 2009 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలని, అండర్-17 వారు 2009 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఈక్రీడల్లో పాల్గొనే విద్యార్థులు స్కూల్ బోనాఫైడ్ (పెన్ నెంబర్) ఆధార్ జిరాక్స్‌తో శుక్రవారం ఉదయం 9 గంటలకు అవుషాపూర్ ఆరోరా కళాశాల సమీపంలోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు పిఇటి భాస్కర్ సెల్ 9154525644, పిఇటి మల్లేశ్ సెల్ 9390068408 లకు సంప్రదించాలని జోనల్ కార్యదర్శి శ్రీరాములు తెలిపారు.

**IN THE COURT OF HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, CUM V ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL- MALKAJGIRI COURT AT L.B. NAGAR**
**O.S. No. 1168 OF 2025**

Between:
**1. Bandaru Sreekar @ Sreekar Reddy,** S/o B Prathap Reddy, Aged about 36 years, Occ: Transport business.
**2. Master Bandaru Medansh** S/o Bandaru Sreekar, Aged about 6 years, Occ: Student.
**3. Kum bandaru Vedhagna,** S/o Bandaru Sreekar, Aged about 4 years, Occ: Student.
All are R/o House No. 4-91/A/4, Fortune County Venture, Prathapsingaram Village, Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana. Pin Coad 500047. **...Petitioners/Plaintiffs**
AND
**1. The Tahsildar** Ghatkesar Mandal, Medchal- malkajgiri District.
**2. All Concerned.**
**...Respondants/Defendants**

Whereas the above named plaintiffs are filed the above case to declare the plaintiffs are the successors and only legal heirs of deceased late Smt MARTHALA NIHARIKA @ BANDARU NIHARIKA W/o Sri BANDARU SREEKAR REDDY and the above matter is posted on **13-10-2025** for appearance of any persons for objections. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication. Hence, take notice as the case is posted on **13-10-2025 at 10.30 a.m,** Kindly appear in persons or through your counsel on the said case dated.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of the land bearing Plot No. 4, admeasuring 115 sq.yards (out of 153 sq.Yards), in survey No.51/B/A and 51/B/AA, situated at Fortune County, prathapsingaram village & Grampanchyat, now in pocharam municipality, Rev. Ghatkesar Mandal, Medchal malkajgiri District, within the jurisdiction and bounded by: East: 30' wide road; West: plot No. 5; South: Neighbours land; North : plot No 4 Northern part.

**Sd/- Seetha Rama Sharma & D. VIJENDER, Advocates,**
Advocate ph.No. 9581065399
H.No.1-8-15/27, Karmanghat, Hyderbad-500079, TS.

## రద్దయిన బస్సులతో ఇబ్బందులు ఎన్నో

**మర్పల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త :** గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు పెంగి ప్రవహించడంతో లోయర్ బ్రిడ్జిలు కొట్టుకుపోవడంతో కల్‌ఖోడా,బంటారంకు బస్సులు రద్దుకావడంతో పలు గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వారం రోజులుగా హైదరాబాద్, తాండూర్ డిపో బస్సులు రద్దుకావడంతో బంటారం మండలానికి రావాలన్నా పోవాలన్నా ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.ఎక్కడకి వెళ్ళాలన్నా గ్రామం నుండి ప్రైవేటు వాహనాలే దిక్కుగా మారుతున్నాయని, ప్రైవేటు వాహన దారులు అదను చూసి అందినంత దండుకుంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.పాఠశాలకు పోవాలన్నా,మండల కేంద్రానికి రావాలన్న విద్యార్థులు,ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రద్దయిన బస్సులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.మర్పల్లి మండలంలోని సిరిపూరం,భంటారం వాగులలో బ్రిడ్జిలు కావడంతో వర్షంకురిసినప్పుడు వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహించడంతో గంటల తరబడి రాకపోకలు బంద్ అవుతున్నాయని ఈవాగుప్రమాదకరంగా మారిన బ్రిడ్జిలు నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు. వర్షాలు కురువగానే వరద నీరు రోడ్డుపై నుండి ప్రవహించడంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి.



రిసోర్స్ పర్సన్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశం మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి వెంకట నారాయణ

## చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మహిళ సంఘాలు పటిష్ఠం కావాలి

**-డిఆర్‌డిఎ పిడి వెంకట నారాయణ పిలుపు**

**చేవెళ్ల, అకోబర్ 8, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో మహిళ సంఘాలు పటిష్టం కావాలని డిఆర్‌డిఎ పిడి వెంకట నారాయణ పిలుపునిచ్చారు.బుధవారం చేవెళ్ల పురపాలక సంఘ కార్యాలయంలో మెప్మాకు సంబందించిన మహిళా సంఘాల గ్రూపుల రిసోర్స్ పర్సన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ పిడి వెంకట నారాయణ మాట్లాడుతూ మహిళ సంఘాలు మరింతగా బలోపేతనం కావాలన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తుందని, ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళ సంఘాల సభ్యులు రాణించాలన్నారు. మహిళ సంఘాల సభ్యులు సంఘాలను పటిష్టం చేసేందుకు ఆర్‌పిల పాత్ర కీలకమన్నారు. సంఘటితంగా ప్రతి ఒక్కరు పని చేసి మహిళలను వ్యాపార రంగంలోకి ప్రోత్స హించాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సి పల్ కమీషనర్ ఎస్.వెంకటేశం, డిసిఎం ఇందిర, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నటుడు శ్రీకాంత్ భరత్‌పై కేసు నమోదు చేయాలి

**ఆమనగల్లు ,అక్టోబరు 8 ప్రభాత వార్త:** జాతిపిత మహాత్మా గాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు శ్రీకాంత్ భరత్ పై చట్టరీత్యా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ గుప్తా డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ అవలంబించిన అహింసా మార్గాన్ని ప్రపంచం కీర్తిస్తుంటే బాధ్యత కలిగిన సినీ నటుడు మహాత్మా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు భారతదేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. అనుచిత వ్యాఖ్యలను జిల్లా ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పగడ్బందీ చట్టాలను తీసుకురావాలని రామ్మోహన్ గుప్త ప్రభుత్వా లను కోరారు.

## తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా హరిబాబురెడ్డి ఎన్నిక



సంతోష్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న హరిబాబురెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 8. ప్రభాతవార్త :** తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మేడ్చల్‌కు చెందిన పోతుల హరిబాబు రెడ్డి గారు నియమించబడ్డారు. ఆయనను నియమిస్తూ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏనుగు సంతోష్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డి బుధవారం మేడ్చల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు రెడ్డి మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను వమ్ము చేయకుండా పని చేస్తానని, రాష్ట్ర సంఘం కార్యవర్గ నియమాలకు లోబడి పని చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పోసానిపల్లి మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు దోసడి రామచంద్రారెడ్డి, కొడకండ్ల దుర్గా రెడ్డి, కోమ్ రెడ్డి మహేశ్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించండి

**షాద్ నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును కలచివేస్తున్న పరిణామం ఇది. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. గవాయ్ గారిపై జరిగిన దాడిని ఖండించలని , సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్‌ఎస్‌ఎస్ పథకం ప్రకా రం చేసిన దాడి అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తుంది. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ గారిపైన మాత్రమే కాదు భారతదేశపు రాజ్యాం గం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్న.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, సమాజన్నీ వ్యవస్థ ను ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా మేము భావిస్తున్నాము తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్‌పై చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించా లన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్‌ఎస్‌ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారు.



పవన్ చౌహాన్

## అప్పారెడ్డిపల్లిలో పిడుగు పడి వ్యక్తి మృతి

**రంగారెడ్డి అర్బన్,అక్టోబరు 08:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షం లో పిడుగుపాటుకు వ్యవసాయ పొలంలో ఉన్న అల్లి బుచ్చయ్య (52) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.అల్లి బుచ్చయ్య గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డివద్ద వ్యవసాయ జీతం ఉండగా బుధవారం పొలంలోనే వ్యవసాయ పనులు చేస్తుడగా పిడుగు పడి అక్కడిక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# క్షతగాత్రులకు సబితా ఇంద్రారెడ్డి పరామర్శ



లక్ష్మణ్ నాయక్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**కందుకూరు,అక్టోబర్08,ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం ఎన్టీఆర్ తండాలో పలు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి తీవ్ర గాయాలు కావడంతో శస్త్రచికిత్స చేయించుకున్నారని, అలాగే అదే తండాకు చెందిన శీను నాయక్ కుమారుడు చిన్న వయసులో జరిగిన ప్రమాదంలో కోమాలోకి వెళ్లి ఇటీవలే కోలుకున్నారని తెలిపారు.ప్రమాదంలో గాయపడిన బాధితులను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,శ్రీను నాయక్ కుమారుడికి పెన్షన్ లేదా ఆర్థిక సహాయం అందించే విధంగా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,తండా వాసులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్‌తో కట్టడి

**మున్సిపల్ కమిషనర్**

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 8, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో బుధవారం బ్లూ క్రాస్ సొసైటీ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ వేయించినట్లు మున్సిపల్ మేనేజర్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో వీధి కుక్కల బెడద అధికమైందని ఇటీవల పలువురు జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను పట్టుకుని వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌కు చెందిన బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు ప్రవల్లిక ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ చేపట్టినట్లు తెలిపారు. విడతల వారిగా వీధికుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద తెలిపారు. దాదాపు యాభైకి పైగా వీధికుక్కలకు వ్యాక్సినేషన్ వేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.



పోచారం మున్సిపల్‌లో వీధికుక్కల నియంత్రణకు బ్లూ క్రాస్ సొసైటీ జూబ్లిహిల్స్‌ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

## విపత్తులు సమయంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు

**మేడ్చల్, అక్టోబర్ 8. ప్రభాతవార్త :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి ఘన్‌పూర్‌లో గల మెడిసిటీ వైద్య కళాశాలలోని సైక్రియాట్రీ విభాగం ఆధ్వర్యంలో విపత్తులు, ఆపదల సమయంలో మానసిక ఆరోగ్యం అందించడం ఎలా అనే థీమ్‌తో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు స్కిట్స్‌తో ప్రారంభించిన ఈ వారోత్సవాల్లో, మానసిక ఆరోగ్యంపై పోస్టర్, ఉపన్యాస పోటీలు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు.కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యశాలలో సైక్రియాట్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రభ విపత్తుల సమయంలో మానసిక రోగులకు ప్రాథమిక చికిత్స పద్ధతులను వివరించారు. అదే విదంగా డాక్టర్ స్ఫూర్తి కామారెడ్డి వరదల నేపథ్యంలో మానసిక ఆరోగ్యంపై కేస్ స్టడీ సమర్పించగా, డాక్టర్ రుత్ అత్యవసర పరిస్థితుల్లో అమలవుతున్న విధానాలను వివరించారు. అనంతరం పోస్టర్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రిన్సిపల్ మహేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపల్ డి. శైలేంద్ర, ప్రొఫెసర్ అనురాగ్ శ్రీవాత్సవ, ఈనాక్షి , మృదుల, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్స కోసం ఎల్‌ఓసి అందజేత

**-ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**కేశంపేట అక్టోబర్ 8 ప్రభాతవార్త:** వివిధ రకాల అనారోగ్యాలతో ఆసుపత్రిలో చూపించుకునే స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం. కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామానికి చెందిన వడ్ల లీలావతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ముందస్తుగా ఆమెకు రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసి వడ్ల లీలావతి కుటుంబ సభ్యులైన గోవిందమ్మకు బుధవారం అందజేసినట్లు బొదునంపల్లి గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ నీళ్ల పాండు తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిప్పళ్ళ శేఖర్, చాకలి మల్లేష్, శ్రీకాంత్, కుమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి చెక్కు అందజేస్తున్న నాయకులు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరుతున్న నాయకులు

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**పరిగి అక్టోబర్ 8 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గం పూడూరు మండలం మేడిపల్లి కలాన్ బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరిపూడూరు మండలం మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరోజు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెంకట రెడ్డి, ఇంద్రా రెడ్డి, తెలుగు నర్సింహులు, బాలరాజు, శ్రీకాంత్, అనుక్, పత్తి వెంకటేష్ తదితరులు సహ సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజల కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణమాఫీ. ఇందిరమ్మ ఇండ్లు.

ఉచిత బస్సు సౌకర్యం అభివృద్ధి కార్యక్రమాలు మాకు ఆకర్షణగా మారాయి.అందుకే ఈ రోజు కాంగ్రెస్ కుటుంబంలో చేరుతున్నాము.పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో,ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ మాకు ఎంతో ప్రేరణనిచ్చింది.అందుకే ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పిటిసి లను సర్పంచులను కాంగ్రెస్ కైవసం చేసుకోవడానికి మేమందరం కలిసికట్టుగా ప్రయత్నిస్తాము అని పేర్కొన్నారు.

# అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ని కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్ నేత పెంటనోళ్ళ నరసింహ మాదిగ డిమాండ్**

**షాద్‌నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ డిమాండ్ చేశారు. షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి సుప్రీం ధర్మాసనంపై విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగ భూషణం మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ" మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ పై శాఖపరమైన తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండ అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అలాగే తన బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు పరచి తమ కుల, మత ఆధిపత్య ధోరణులు మారేలా మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని వీధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసిన మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసులపై విచారణ కొనసాగించిన గొప్ప హృదారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి గారని గుర్తుచేశారు ప్రజలు న్యాయవ్యవస్థను నమ్మి, పాలనాపరమైన లోపాలను సవరించి ప్రజలకు న్యాయం చేసే సర్వోన్నతమైన శాసన వ్యవస్థగా ఖిన్యాయ స్థానాలనుఖి కొలుస్తారని అలాంటి సుప్రీంకోర్టులో దాడి చేసి పశ్చాత్తాపమే లేకుండా ప్రవర్తించి లాయర్ రాకేష్ కిషోర్ ఈదేశ ప్రజల్ని గాయపరచాడని అన్నారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగకుండా కుల, మత, రాజకీయ ఇతరత్రా ఆధిపత్య ప్రభావాలు లేకుండా కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం మాదిగ ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు చెనగళ్ల శ్రావణ్ కుమార్ మాదిగ , నందిగామ మండలం ఇంచార్జ్ఎర్రోళ్ల సురేష్ మాదిగఎ ఎమ్ ఎస్ ఎఫ్ సీనియర్ నాయకులు, చెరుకు పల్లి శ్రీను మాదిగ ఎమ్మార్పీస్ నాయకులు,జంగారి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నందిగామ గ్రామ అధ్యక్షుడు, విట్యాల యాదగిరి మాదిగ కిషన్ నగర్ మండల గ్రామ అధ్యక్షుడు, జోగు శ్రీశైలం మాదిగ, ఎల్లంపల్లి శీను మాదిగ, పామెన చింటూ మాదిగ, జోగు సిద్ధార్థ మాదిగ, పామెన లింగం మాదిగ, పాల్గొన్నారు.




అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టిన ఎమ్మార్పీఎస్



హామి కార్డును విడుదల చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు చేర్చాలి

**- మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, అక్టోబర్ 08,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీముల అమలు నెరవేర్చకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని, దానిని ఎండగట్టేందుకు ప్రజలను బిఆర్ఎస్ శ్రేణులు చైతన్యంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాలులో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్ అధ్యక్షతన మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డి సి సి బి డైరెక్టర్, ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ఆమనగల్లు కడ్తాల్,తలకొండపల్లి,మాడ్గుల మండలాల పార్టీ ముఖ్య నేతలు ఉప్పల వెంకటేష్ గంప వెంకటేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి లతో కలిసి జైపాల్ యాదవ్ విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు.ఆరు గ్యారంటీల స్కీం అమలు చేయని డిమాండ్ చేశారు.



ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,తదితరులు

## కాంగ్రెస్ బాకీ కార్డు ఇంటింటా ప్రచారం

**యాచారం అక్టోబర్8, ప్రభాతవార్త:** ఎన్నికల హామీలను నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. బుధవారం యాచారం మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిష్టన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భాకి కార్డు ఇంటింట ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత రెడ్డి,మాజీ జడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మయాదయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్య దర్శి పాశ్చ భాష,డా వర్యవాత్ రాజునాయక్ హాజరై ఇంటింటా తిరిగి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని కాంగ్రెస్ బాకీ కార్డును ప్రచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగక ప్రజలంతా అస్తవ్యస్తంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్ళను కూల్చి రియల్ వ్యాపారాన్ని దారుణ పరిస్థితులు ఏర్పడే విధంగా చేశారని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రభుత్వం తీరు మారకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందని సరైన సమయానికి అందడం లేదని ఆరోపించారు.దేశ చరిత్రలోనే రైతు బీమా గొప్ప పథకమని అది కూడా నీరుగారిచే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు చిగురింత శ్రీనివాస్ రెడ్డి,ఎండి అబీబుద్దీన్,కారింగ్ యాదయ్య,మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి, కాజు మహ్మద్, డా చిక్కుడు గుండాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి : ఎమ్మెల్యే

**షాద్‌నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** అందరూ బాగుండాలి సలీం భాయ్.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్టు సలీం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించుకున్నారు. జర్నలిస్టుగా సలీం భాయ్ పదిమందికి సమాచార సహకారం అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సమాజంలో మన వెంట వచ్చేది మంచి తప్ప మరొకటి ఉండదని ఇతరుల ప్రయో జనాలు కోరుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని సూచించారు. సలీం వెంట సీనియర్ జర్నలిస్టులు కెపి, నర్సింహారెడ్డి ఉన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన సలీం



విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న బిజెవైఎం నేతలు

## ప్రీ ప్రైమరీ స్కూల్‌ను తరలించడం సరికాదు

**బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజీ**

**కేశంపేట అక్టోబర్ 8 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట లో ఉన్న ప్రి ప్రైమరీ స్కూల్‌ను సంగేంకు తరలించడం సరికాదు అని కేశంపేట మండల కేంద్రంలోని మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్‌కు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించిన బీజేవైఎం కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ అధ్వర్యంలో వినతి పత్రన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్లాస్ ఖాన్ పేటలో నడుస్తున్న ప్రీ ప్రైమరీ స్కూల్ సంగేం కు ఎ రకంగా తరలిస్తున్నారని ప్రశ్నించారు, ప్రజలకు అవసరమైన చోట ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయల్సింది పోయి ఒక వ్యక్తి కోసం స్కూల్ ని వేరొక చోటికి తరిలించి విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కాలిగిస్తారా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ తరలించాలన్న ఆలోచనను వెనక్కి తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాకేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో విద్యా కు పెద్ద పీట వేస్తూన్నమంటున్న ప్రభుత్వం చదువుకునే విద్యార్థులను కాదని కొంతమంది వ్యక్తుల కోసం ఈ రకంగా స్కూల్ లను తరలించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం కోకన్వీర్ కరేడ్ల నరేందర్ రెడ్డి.సినియర్ నాయకులు మున్నూరు యుగంధర్, కొండపల్లి శ్రీకాంత్, మణికంఠ, శ్రీధర్, రాము, రమేష్, మండల బిజెపి నాయకులు తదితరులు



మధుసూదన్ రెడ్డిని కలిసిన గ్రామ ప్రజలు

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

### గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**షాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజల కనుగుణంగా మోలిక వస్తువులు ఏర్పాటు చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని పెదవేడు, లింగారెడ్డి గూడ గ్రామ మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, శేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం నగరంలోని మధుసూదన్ రెడ్డి స్వగృహంలో ఆయనను కలిసి గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల కనుగుణంగా మోలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రజా సంక్షేమ ఫలాలను అర్హులందరికి అందేలా చూడాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి, లింగారెడ్డిగూడెం, సాయి రెడ్డిగూడెం గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పరుచుకోవాలి

### జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షుడు జాకీ షరీఫ్

**షాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో నుండి చదువుకున్న, నీతి నిజాయితీ కలిగిన వ్యక్తిని ఏకగ్రీవంగా సర్పంచ్, ఎంపీటీసీలుగా ఎన్నుకోవాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షుడు జాకీ షరీఫ్ అన్నారు. బుధవారం ఆయన షాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వృధా ఖర్చులకు పోయి చాలామంది అభ్యర్థులు తమ ఆస్తులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఓట్లను కొనుగోలు చేసేందుకు డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు బహుమతులుగా ఇచ్చేందుకు లక్షలు, కోట్లల్లో డబ్బులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. డబ్బులు ఖర్చు చేసి గెలుపొందిన వ్యక్తి గ్రామాభివృద్ధికి పాటుపడలేడని, తన సొంత లాబాపేక్షతోనే పనిచేస్తాడని అన్నారు. కులానికి, మతానికి, వర్గానికి పాటుపడకుండా, పక్షపాతం లేకుండా గ్రామ అభివృద్ధికి పనిచేసే, చదువుకున్న వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ప్రభుత్వము నుండి గ్రామ అభివృద్ధికి పారితోషకం అందుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు, యువకులు అందరూ ఆలోచించి తమ గ్రామాభివృద్ధికి ఏకగ్రీవంగా ప్రజాప్రతినిధిని ఎన్నుకోవాలని, ఆ దిశగా అందరూ ఆలోచన చేయాలని ఆయన కోరారు.

## షాద్‌నగర్‌లో రహదారుల సమస్యకు మోక్షం

### సిసి రోడ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కాలనీవాసులు

**షాద్‌నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** శంకరన్నా.. కృతజ్ఞతాభివందనం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీ ఫేజ్ టులో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్న నేపథ్యంలో గతంలో ఈ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెండు సిసి రోడ్లను మంజూరు చేశారు. బుధవారం ఈ సీసీ రోడ్లకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మహేందర్ రెడ్డి, శ్యాంప్రసాద్, అక్రమ్, రమేష్, వినోద్, శ్రీనివాస్ రావు, ఫక్రుద్దీన్, రహీం, సుబ్బారావు, సయ్యద్ ఖాదీర్, బచ్చలి నరేష్, అనిల్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

## అందరూ అందుబాటులో ఉండాలి

**జిల్లేడు చౌదరిగూడెం, అక్టోబరు ,08 (ప్రభాతవార్త):** రాబోయే ఎన్నికల సమయంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎంపిటిసి. జడ్పిటీసి ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలకు వచ్చే ఎన్నికల అధికారులకు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి లక్ష్మారెడ్డి, టెక్నికల్ అసిస్టెంటు వినోద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రకారంగా టిక్కెట్ ఇస్తాం

### ఎన్నికలపై కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం



**తలకొండపల్లి అక్టోబర్7, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మంగళ వారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఖానాపూర్ గ్రామంలోని వారి స్వగృహంలో తలకొండపల్లి,మాడుగుల మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా ఎదుర్కొని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవులకు పోటీపడే వారికి త్వరలో సర్వే నిర్వహించి సర్వే ప్రకారంగా వారికి టిక్కెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల్లో గెలిచేందుకు ప్రతి ఒక్కరు శాయశక్తుల కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తలకొండపల్లి , అభ్యర్థిగా గుజ్జులా మహేష్,తిరుమణి యాదయ్య గౌడ్,పయ్యావుల రమేష్ యాదవ్, కానుగుల దశరథ్, గొరిగే వెంకయ్య,రవీంద్ర యాదవ్,చిత్తరంజన్,తో పాటుమరో నలుగురు చొప్పున మొత్తం 11 మంది ... అభ్యర్థులుగా కాంగ్రెస్ టికెట్ కావాలని అడిగారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, గుజ్జులా మహేష్ నాయకులు వెంకటరెడ్డి తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విరిసేను కమలాలే..!



విరబూసిన బ్రహ్మ కమలం

**షాద్‌నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గంలో మరోమారు బ్రహ్మ కమలాలు విరగబూస్తున్నాయి. ఏడాదిలో ఒకసారి పూసే ఈ పువ్వు ఈ ఏడాదిలో రెండు పర్యాయాలు రావడం విశేషంగా చెప్పవచ్చు. షాద్ నగర్ పట్టణంలోని మల్కయ్య గారి సునీత వెంకట్ రెడ్డి దంపతుల గృహంలో అనేక పువ్వులు విరబూసాయి. అదేవిధంగా నందిగామలోని సారా శ్రీనివాస్ గౌడ్, మాధవి దంపతుల స్వగృహంలో కూడా ఈ బ్రహ్మ కమలం విరబూసింది. దీంతో ప్రముఖములాలను ఆ శివయ్యకు ప్రీతిపాత్రమైంది కాబట్టి శివలింగంపై ఉంచి చిన్నారులు పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా సాధారణంగా నేడు మన ఇళ్ళలో లభ్యమయ్యే బ్రహ్మకమలాలు తెల్లని వర్ణంలో ఉంటాయి. జాగ్రత్తగా పోషించుకుంటే ఇవి ఒక్కో మారు పది పన్నెండు వరకూ పూస్తుంటాయి. సీతా మాతకు అమ్మవారిని పూజించను లవకుశలు తెచ్చింది ఈ బ్రహ్మకమలాలనే అని చరిత్ర చెబుతుంది. ఏది ఏమైనా ఈ బ్రహ్మకమలం, ఆకుకు మాత్రమే పూసే ఒకే ఒక్క చిత్రమైన పువ్వు. చిన్న క్లిప్పుతో ఆకుకు పువ్వు గుచ్చినట్లుండే ఈ పుష్పం తీరే వేరు.

### బ్రహ్మ కమలాలు.. బహు సుందర రూపాలు..

**చేగూరు బసప్ప, కవిత దంపతుల ఇంట్లో ప్రత్యక్షం**

**షాద్‌నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** అరుదుగా పూస్తూ.. అందాల విందులు చేస్తూ.. ఆహ్లాదాన్ని పంచే బ్రహ్మ కమలాలు ఆవిష్కరించాయి.. ఆనందాలను పంచాయి.. షాద్ నగర్ పట్టణంలోని వినాయక గంజ్ లో నివాసం ఉండే చేగూరు బసప్ప, చేగూరు కవిత దంపతుల ఇంట్లో అరుదుగా పూసే ఈ బ్రహ్మ కమలాలు కనిపించాయి. అరుదైన బ్రహ్మ కమలాలు కనిపించడంతో వీటిని చూసేందుకు స్థానికులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు.



విరబూసిన బ్రహ్మ కమలం

# భూములు కోల్పోతున్న మమ్మల్ని ఆదుకోవాలి



ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన రైతులు

### రేడియల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు

**షాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** సన్నా, చిన్న కారు రైతులమైన మేము ఉన్న ఎకరం, రెండెకరాల్లో సాగు చేసుకుంటూ జీవిస్తున్న మా భూముల్లో నుండి రేడియల్ రోడ్లు వేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని వివిధ గ్రామాలలో రైతులు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి మొరపెట్టుకున్నారు. షాబాద్ మండల పరిధిలోని నందార్ ఖాన్ పెట్, మాచాన్ పల్లి గ్రామాల రైతులు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి నాయకులతో కలిసి బుధవారం నగరంలోని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇంటిలో ఆయనను కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాతల కాలం నుండి ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అలాంటి భూములనుండి రేడియల్ రోడ్డు వేస్తున్నట్లు సర్వేలు చేస్తూ, మార్కింగ్ ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు కోల్పోకుండా చూడాలని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి తెలుపుకున్నారు. రైతులకు అన్యాయం జరగకుండా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి పొన్న రాజీవ్ రెడ్డి, కృష్ణచారి, అశోక్, కూతురు మహేందర్, రైతులు జగదీష్ గౌడ్, ఎర్ర మల్లేష్, పొన్న జంగారెడ్డి, సందీప్ రెడ్డి, పొన్న జయసింహారెడ్డి, చాకలి మంగమ్మ, బింగి శ్రీనివాస్, గుల్ల శివకుమార్, కుమ్మరి ఆంజనేయులు, గౌండ్ల మల్లేష్, చాకలి యాదగిరి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీచోట ఓటు చోరి

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** దేశంలో ప్రతీచోట ఓటుచోరి చేసిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆమీర్‌పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటుచోరిపై అవగాహన, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ప్రజా స్వామ్య పరిరక్షణలో బాగస్వాములు కావాలన్నారు. ఓటు హక్కు మనందరి బాధ్యత అని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓటు చోరికి గురికాకుండా చెక్ పెట్టాలని అన్నారు. ఓటు చోరిపై ప్రజలందరిలో అవగాహన కల్గివుండాలని తెలిపారు. దేశంలో అట్టడుగు వర్గాల పేద ప్రజల ఓట్లను భారతీయ జనతాపార్టీ ఓ పథకం ప్రకారం గల్లంతు చేస్తుందని తమ పార్టీ ప్రభాల్యం పెంచుకోవడానికి ఇతర రాష్ట్రాల వారి ఓట్లను నమోదు చేయిస్తూ గెలుపొందడానికి ఓట్ల చోరి కార్యక్రమానికి శ్రీకారం ఇది అత్యంత ధారుణమైన సంఘటనగా ఆయన అభివర్ణించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇతర దేశాల వారితో పాటు పక్క రాష్ట్రాలకు చెందిన 40 నుంచి 50వేల మంది దొంగ ఓటర్లు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ ఓటర్లను అన్నింటిని తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, పిసీసీ కార్యవర్గ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాకీ ఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, మహేశ్వరం మాజీ సర్పంచ్ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్, రాజునాయక్, మురళీధర్ రెడ్డి, హరినాథ్ గౌడ్, బాల్ రాజు, లాజర్, విఠల్ నాయక్, పాండునాయక్, పాండు,ఆవుల రఘుపతి తదితరులున్నారు.

# బాకీ కార్డుల పేరుతో బిఆర్ఎస్ కొత్త నాటకం

### రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం,అక్టోబర్8, ప్రభాతవార్త:** బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారని, అవన్నీ అమలు చేశారో లేదో చెప్పాలని నిలదీశారు. ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తారన్నారు. మిగులు రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళ్లు పూర్తికాకుండానే తమ ఉనికి కోసం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణ మాఫీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, సుమారు 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు జరుతుందని, ఈ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కూడా లబ్ధి పొందారని. అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## ఉర్దూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజరైన డి.ఈ.ఓ

**శంకర్‌పల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త :** శంకర్ పల్లి మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో కే ఎన్ ఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 126 మంది విద్యార్థులకు అవసరమగు, 6,00,000 లక్షల రూపాయల విలువతో కూడిన మౌలిక వనరులను సమకూర్చారు. ఇందులో భాగంగా 5 టాయిలెట్స్, 1 తరగతి గది నిర్మాణము చేపట్టారు. మిగతా 5తరగతి గదులకు కరెంటు పనులను చేపించారు, కే ఎన్ ఏ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ఆస్మా నిక్కత్ మాట్లాడుతూ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల భవిషత్ తరగతి గదులలో నిర్మించ బడుతుందని పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల దెవలప్ మెంట్ ఆఫీసర్ వెంకయ్య, తహసీల్దార్ సురేందర్, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, సీపీఎస్ జిల్లా ప్రెసిడెంట్ తాహెర్ అలీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నౌషీన్ సుల్తానా, ఆదర్శ పాఠశాల ప్రధాన ఉపధ్యాయులు శోభా రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జిల్లా పాత్రికేయులు సలీం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరళ, పాఠశాల శ్రేయోభిలాషులు గౌస్,రఫీక్, ఉపాధ్యాయులు అర్షియ, ధనలక్ష్మి, సాలెహ పాల్గొన్నారు.



ఉర్దూ మీడియం పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాధికారి

## బిటెక్ విద్యార్థి సాత్విక్‌రెడ్డి అదృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** కళాశాలకు వెళ్లిన ఓ బిటెక్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్‌నగర్‌కు చెందిన గట్టు మల్లారెడ్డి కుమారుడు సాత్విక్‌రెడ్డి (21) ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. దసరా సెలవులు ముగిసిన వెంటనే ఈనెల 4వ తేదీన సాయంత్రం అంకుశాపూర్‌లోని హాస్టల్‌కు వచ్చి 6వ తేదీన ఉదయం హాస్టల్ నుంచి కళాశాలకు వెళ్తున్నట్లుగా వెళ్లి మొబైల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. కాగా సాత్విక్‌రెడ్డి హాస్టల్‌కు ఇంటికి తిరిగి రాకపోవడంతో అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో విద్యార్థి సాత్విక్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి బుధవారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



## కళాశాల విద్యార్థిని అదృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** కళాశాలకు వెళ్లిన ఓవిద్యార్థిని అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన సాదు రాజేశ్‌కుమార్ కూతురు రంగ తేజస్వి (19) ఘట్‌కేసర్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నది. బుధవారం ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి కళాశాలకు బయలుదేరి వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో ఆమె కోసం కుటుంబసభ్యులు అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో తండ్రి రాజేశ్‌కుమార్ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.







## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అప్పగింత ఎస్సై శైలజ

**కోట్‌పల్లి, అక్టోబరు 08, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన బంటు అనిత, తన రెడ్మి సెల్‌ఫోన్‌ను పోయిందని కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగిందని అదే విధంగా కోట్‌పల్లి చెందిన జోషి వెంకటేష్ తన రెడ్మి సెల్‌ఫోన్ సెప్టెంబరు నెలలో పోవడంతో పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు దీంతో ఎస్సై సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేసి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి బుధవారం నాడు బాధితులకు అప్పగించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## నేరాల నియంత్రయణకు సిసి కెమెరాలు దోహదపడతాయి

### దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్

**దౌల్తాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** సిసి కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడతాయని దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో బుధవారంరోజు గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..సీసీ కెమెరాలు ఉన్నాయన్న భయంతో గ్రామాల్లో దొంగతనాలు జరిగే అవకాశం చాలా తక్కువ అని, మహిళల పట్ల ఆకతాయిలు చేసే అల్లర్లకు కళ్లెం వేయవచ్చని, గ్రామాల్లో దొంగతనాలు దోపిడీలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. అలాంటి సంఘటనలు ఎమైనా చోటు చేసుకుంటే సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను సులువుగా గుర్తించవచ్చని అన్నారు.

## మెడికల్ కళాశాల ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తరలించవద్దు



ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న అభివృద్ధి వేదిక సభ్యులు

**కొడంగల్,అక్టోబర్ 08,ప్రభాతవార్త:** కొడంగల్ మండలంలోని అప్పయిపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాల,పాత కోడంగల్‌లో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న వార్తల నేపథ్యంలో కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ ఆఫీసర్‌ను కలిసి ఇట్టి కళాశాల,పాఠశాలలను కొడంగల్ నుంచి తరలించవద్దని కొడంగల్ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో మెమోరండం ఇచ్చారు. ఇట్టి సమాచారన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేరవేస్తామని ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి వారికి హామి ఇచ్చారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## పత్తి పంటపై నానో యూరియా పిచికారీ

**కొడంగల్,అక్టోబర్ 08,ప్రభాతవార్త:** కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామ రైతు బొందెంపల్లి కిష్టప్ప పొలంలో పత్తి పంటపై ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం నుంచి పంట కోలుకోవడానికి బుధవారంరోజు నానో యూరియా పిచికారీ చేశారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారిణి తులసి రుద్రారం, అంగడి రాయిచూర్ గ్రామాల రైతుల యొక్క పత్తి పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం నానో యూరియా వాడకం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో మెరుగైన దిగుబడిని పొందవచ్చని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు శ్రీపతిరెడ్డి, పావని, రైతులు పాల్గొన్నారు.

## సాగారం తండా పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని కెటాయించాలి

### డిఈవోకి వినతి

**దుద్యాల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాగారం తాండ ప్రాథమిక పాఠశాలకు అదనంగా మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకదేవి ని తండా వాసులు కోరారు. ఈ పాఠశాలలో 5 తరగతిలో 52 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. ఇంతమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడితో బోధన ఎలా చాలా ఇబ్బందిగా మారడంతో పాటు వి ద్యార్థులకు బోధనలో న్యాయం జరగడంలేదని తాండవాసులు అన్నారు. దీంతో ఒక ఉపాధ్యాయుడిని పాఠ శాలకు కేటాయించాలని పలు మార్లు తండావాసులు డిఈవోకు వినతిపత్రం అందించారు. స్పందించిన డిఈవో రేణుకా దేవి దుద్యాల్ మండల విద్యాధికారికి ఫోన్ చేసి గురువారం నుండి మరో ఉపాధ్యాయుని కేటాయించాలని ఆదేశించినట్లు తండావాసులు తెలిపారు. వెంటనే స్పందించి మరొక ఉపాధ్యాయుని కేటాయించడం ఆనందంగా ఉందని తాండవాసులు పేర్కొన్నారు. డీఈవోని కలిసిన వారిలో సాగరం తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ రాథోడ్, గోపాల్ నాయక్, లాలునాయక్, కరుణాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న తాండావాసులు